31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 05 డిసెంబర్ 2025 పేజీలు : 8

# ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 4 :** గ్రామ పంచాయితీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు.గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బందికి గురువారం మూడవ రాండమైజేషన్ ప్రక్రియను సాధారణ పరిశీలకులు రమేష్ కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలనే ఉద్దేశంతో రాండమైజేషన్ చేపట్టినట్లుగా పేర్కొన్నారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను ఎలాంటి లోపాలు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులు రఘువరన్, మదన్మోహన్, రేవంత్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





ఉద్యమంలోనే ప్రాణాలు వదిలిన తల్లి సులోచన

బిడ్డ ,అల్లుడు,భార్య,కొడుకు, కోడలు అందరూ నక్సలైట్లే

ఇంకా తుపాకీ వదులని తండ్రి స్వామి

జైల్లో ఉన్న కూతురు లావణ్య

లొంగిపోయిన కుమారుడు రమేష్

# సకుటుంబ... సపరివారం మావోయిస్టులే!



## పరిచయం అక్కరలేని పేరు పడ్కల్ స్వామి !

**చురకలు ప్రతినిధి, జగిత్యాల ప్రతినిధి :** ఇప్పుడు అడివిలో కుప్పలు కుప్పలుగా ఎన్కౌంటర్లో మావోయిస్టులు చనిపోతున్న సంగతి తెలిసిందే. 28ఏళ్ల క్రితం నిజామాబాద్ జిల్లాజరిగిన ఓ ఎన్కౌంటర్ ఘటన ఆ తర్వాత ఆ నక్సలైట్ నాయకుడి ఇంటి పేరును మార్చివేసింది. నిజామాబాద్‌లో హీరోగా మారిపోయారు ఆ నక్సలైట్..ఆయనే కాదు సకుటుంబ సపరివారంగా సతీసమేతంగా మావోయిస్టు పార్టీ కి అంకిత మైన కుటుంబంగా మిగిలింది. 1998 లో జగిత్యాల నిజామాబాద్ కలిపి పీపుల్స్ వార్ పార్టీ కి పశ్చిమ కార్యదర్శిగా పనిచేశారు.లోకేటి చందర్ నిజామాబాద్ స్వామి పేరుతో ఉండగా పడకల్ లో షెల్టర్ తీసుకున్న స్వామి దళాన్ని 400 మంది పోలీసులు చుట్టు ముట్టారు.తెల్లవారు ఝూమున నాలుగు గంటలకు పోలీస్ చుట్టుముట్టి కాల్పులు జరిపే అదేరోజు గొడ్లు,బర్లు వస్తున్న వేళ స్వామి తప్పించుకున్నారు.ఆనాటి పడకల్

2లో

# నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహణ

◆రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని




**చురకలు విలేఖరి,జగిత్యాల, డిసెంబర్, 04 :** జిల్లాలలో పంచాయతీ ఎన్నికలను నిబంధన ప్రకారం నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లు, ఎస్పీలతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.జగిత్యాల కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జనరల్ అబ్జర్వర్ జి. రమేష్ లతో కలిసి పాల్గొన్నారు.పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉపసర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలలో ఉప సర్పంచ్ నియామకం నిబంధనల ప్రకారం జరిగేలో చూడాలని అన్నారు.ఏకగ్రీవంగా ఎంపికైన గ్రామ సర్పంచ్

2లో

# సర్పంచ్ బరిలో పాత్రికేయ కుటుంబాలు







## గ్రామ రాజకీయాల్లో జర్నలిస్టుల కొత్త అడుగు

(కాలగిరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్)

సారంగాపూర్ మండలంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలు ఈసారి ప్రత్యేక ఆకర్షణగా మారాయి. ఎందుకంటే, ప్రజా సమస్యలను ప్రతిరోజూ కాగితం మీదకు తీసుకొచ్చే పాత్రికేయులే ఇప్పుడు వాటి పరిష్కారం కోసం నేరుగా ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. సమాచారంతో ప్రజలకు సేవ చేసిన వారు%ౌ% ఇప్పుడు గ్రామాల అభివృద్ధికి ప్రత్యక్షంగా కృషి చేయాలని ముందుకు రావడం అందరిలో ఆసక్తిని రేపుతోంది. సారంగాపూర్ మండల కేంద్రం గ్రామపంచాయతీకి చెందిన 'సాక్షి' రిపోర్టర్ కోంద్ర సుబ్బారెడ్డి సతీమణి కొంద్ర నాగమణి, సారంగా పూర్ గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నారు. జనరల్ మహిళా కోటాలో ఉన్న ఈ స్థానాన్ని అభివృద్ధి, పారదర్శకత దిశగా తీసుకెళ్లాలన్న సంకల్పంతో ఆమె రంగంలోకి దిగారు. నాగమణి ప్రచారంలో "సమస్యలు తెలుసు

2లో

## ఉరి వేసుకొని వ్యక్తి మృతి

**చురకలు విలేఖరి,పెగడపల్లి డిసెంబర్ 04 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని రాములపల్లి గ్రామానికి చెందిన నీలం అరవింద్ ఉరి వేసుకుని మృతి చెందినట్లు పెగడపల్లి ఎస్ఐ ఇ. కిరణ్ కుమార్ గురువారం తెలిపారు. మృతుడు అరవింద్ బీటెక్ పూర్తి చేసి, ప్రస్తుతం తన ఇంటి వద్ద ఉంటూ ఉద్యోగ అన్వేషణలో ఉండగా బుధవారం సాయంత్రం తన కుటుంబ సభ్యులు మంచిగా బ్రతకమని మృతుడిని మందలించడంతో మనస్థాపం చెంది ఇంట్లో ఉరి వేసుకోగా,కోన ఊపిరితో ఉన్న అరవింద్‌ను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా బుధవారం సాయంత్రం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు.ఇట్టి విషయంలో మృతుని తండ్రి నీలం రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

# సర్పంచ్ బరిలో పాత్రికేయ కుటుంబాలు

**మొదటి పేజీ తరువాయి....** పరిష్కారం చూపే అవకాశం ఇవ్వండి" అంటూ గ్రామస్తులను ఆకట్టుకుంటు న్నారు. ఆమె పోటీ వెనుక ఉన్న ఓ ముఖ్య కారణం తన మామ, అభ్యుదయ నాయకుడు, సారంగాపూర్ గ్రామానికి ఐదు దశాబ్దాల పాటు నాయకత్వం వహించిన కొండ్ర మల్లారెడ్డి.బట్టపల్లి సర్పంచ్ స్థానాన్ని జనరల్ మహిళకు కేటాయించడంతో, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ మర్రిపల్లి రమేష్ సతీమణి అశ్విని పోటీ చేస్తున్నారు. అశ్విని బీఈడీ పూర్తి చేసిన ఉన్నత విద్యావంతురాలు. గ్రామ సమస్యలను అర్థం చేసుకునే సామర్థ్యం, చదువుతో వచ్చిన స్పష్టత వీటితో ఆమె ప్రచారంలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. ప్రజలతో సన్నిహితంగా ఉంటూ, వారి సమస్యలను అర్థం చేసుకున్న అశ్విని గ్రామాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నారు. గ్రామంలోని మహిళలు, యువత అశ్వినికి మంచి మద్దతు ఇస్తున్నట్లు కనిపిస్తోంది.పెంబట్ల గ్రామ సర్పంచ్ స్థానం ఎస్సీ మహిళకు కేటాయించడంతో, 'ప్రజాపక్షం' పాత్రికేయుడు కొలుపాక రాజు సతీమణి రాధ పోటీ చేస్తున్నారు. గ్రామ ప్రజల సమస్యలతో చాలా కాలంగా మమేకమై ఉన్న ఈ కుటుంబం ఈసారి ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టింది. గ్రామంలో "పని చేస్తారనే నమ్మకం" రాజు కుటుంబానికి ప్రధాన బలం.రేచపల్లి సర్పంచ్ స్థానం బీసీ వర్గానికి కేటాయించగా, ఈ అభ్యర్థుల జాబితాలో ఇప్పుడు ఇద్దరు పాత్రికేయులు నిలిచారు.రేచపల్లి గ్రామానికి చెందిన 'జనం పవర్' పాత్రికేయులు బాస మహేష్ పటేల్ రేచపల్లిలో ఎన్నికల వాతావరణాన్ని మరింత రసకందాయంలో నింపారు. సమస్యలపై స్పష్టమైన అవగాహన, గ్రామ ప్రజలతో ఉన్న అనుబంధం అతనిని పోటీలో ప్రధాన అభ్యర్థిగా నిలబెడుతున్నాయి. ఇదే గ్రామానికి చెందిన 'వార్త' రిపోర్టర్ జోగిని పెల్లి శ్రీనివాస్ గౌడ్ కూడా సర్పంచి స్థానానికి బరిలో నిలిచారు. గ్రామస్తులతో దగ్గర సంబంధం, స్థానిక సమస్యలపై అనుభవం అతని ప్రచారానికి బలమవుతున్నాయి.గ్రామాలు ఎదుర్కొనే సమస్యలను అత్యంత దగ్గరగా చూసిన వారు పాత్రికేయులు. ఇప్పుడు అదే అనుభవాన్ని గ్రామాభివృద్ధికి ఉపయోగించాలని వారి కుటుంబాలు ముందుకు రావడం మంచి పరిణామంగా ప్రజలు భావిస్తున్నారు."ప్రజా సమస్యలు ఎక్కడున్నాయి, ఏం చేయాలి అన్నది వీరికి తెలుసు%ొ% కాబట్టే మంచి మార్పు వస్తుందనే నమ్మకం ఉంది" అని గ్రామ పెద్దలు చెప్పుకుంటున్నారు.సారంగాపూర్ మండలంలో ఈసారి జర్నలిస్టు కుటుంబాలు సర్పంచ్ బరిలోకి రావడం నిజంగా గ్రామాలకు కొత్త దిశను చూపే అవకాశం కల్పిస్తోంది. పత్రికల్లో ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చిన చేతులు ఇప్పుడు గ్రామాభివృద్ధి కోసం పనిచేస్తాయన్న నమ్మకం ప్రజల్లో పెరుగుతోంది. ఇవాళ గ్రామాల తీర్పు ఏదైతే వస్తుందో రేపటి అభివృద్ధి దిశ అదే నిర్ణయించనుంది.

## నూతన కార్యవర్గం నియామకం

**చురకలు విలేఖరి,కమాన్‌పూర్,డిసెంబర్ 4 :** కమాన్‌పూర్ గ్రామ కురుమ సంఘం నూతన కార్యవర్గం నియామకం కమాన్ పూర్ గ్రామ కురుమ సంఘం భవనంలో నిర్వహించారు.కురుమ సంఘం నూతన అధ్యక్షులుగా గోపు మహేందర్, ఉపాధ్యక్షులుగా నరిగే శంకర్, గౌరవ అధ్యక్షులుగా తూండ్ల పెద్ద రాజయ్య, సలహాదారులుగా పోతరాజు సతీష్, కార్యవర్గ సభ్యులుగా నీలి రాజయ్య,దుర్కి పర్వతాలు,గోవిందుల పర్వతాలు,గుంటి శ్రీనివాస్,కొమ్ము మల్లేష్, సాన కొమురయ్య,దుర్కి కుమార్,కంచు పోచాలు,జట్టి రాజయ్య, ఉన్నారు.

# నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహణ




**మొదటి పేజీ తరువాయి...** పోస్టులకు ఫారం 10 ప్రకారం ఫలితాల ప్రకటన చేపట్టాలని అన్నారు.నామినేషన్ల ప్రక్రియ ముగిసిన తర్వాత సంబంధిత గ్రామాలలో స్టేజ్ 2రిటర్నింగ్ అధికారుల నియామకం పూర్తి చేయాలని అన్నారు.నామినేషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకున్నందున సంబంధిత రిపోర్టులు టి- పోల్ నందు పెండింగ్ లేకుండా నమోదు చేయాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి వచ్చిన నామినేషన్‌లలో వాలీడ్ నామినేషన్ వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు.పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని,ప్రతి మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ నిబంధనల ప్రకారం ముద్రించాలని అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో ఎటువంటి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరుగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు.పంచాయతీ ఎన్నికల చాలా తీవ్రంగా జరుగుతాయని , ఒక్క ఓటు కూడా చాలా ముఖ్యంగా మారుతుందని,అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.లా అండ్ ఆర్డర్ అదనపు డిజిపి మహేష్ భగవత్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలలో అక్రమంగా నగదు,మద్యం, ఆభరణాలను ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు తరలించే పక్షంలో నిబంధనల ప్రకారం సీజ్ చేయాలని అన్నారు.పోలింగ్ నాడు సరిహద్దు ప్రాంతాల్లో అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సీజన్ నడుస్తున్నందున రైతుల వద్ద నుంచి ఆధారాలు పరిశీలించాలని , పంట డబ్బులకు ఆధారాలు ఉంటే సీజ్ చేయవద్దని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, జిల్లా నోడల్ అధికారులు బి. నరేష్, మనోజ్ కుమార్, మదన్మోహన్, రేవంత్ , సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సకుటుంబ..సపరివారం మావోయిస్టులే..!

**మొదటి పేజీ తరువాయి...**
ఎన్కౌంటర్లో ఇద్దరు పోలీసులు,ఐదుగురు నక్సల్స్ చనిపోగా స్వామి తప్పించుకున్నారు.ఆ దెబ్బతో పడకల్ స్వామిగా మారిన ఆయన గురించి మరిన్ని విషయాలు ఔను...

మావోయిస్టు నక్సలైట్ లోకేటి రాంచందర్ అలియాస్ స్వామి...

నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల ప్రజలకు ఈ పేరు సుపరిచితం. ఒక ఇంట్లో స్వామి దళం ఉంటే, చుట్టుపక్కల చేరిన పోలీసులు ఏకదాటిగా కాల్పులు జరిపితే, తన తోటి దళ సభ్యులు ఐదుగురు మరణించినా... ఆ పోలీసుల కళ్లు గప్పి తప్పించుకుని హీరో అయ్యాడు స్వామి. అప్పటి నుంచి పోలీసులు అతన్ని టార్గెట్ చేసి గాలింపు ఉధృతం చేశారు. ఆయన కుటుంబీకులను వేధించారు. స్వామిని స్ఫూర్తిగా తీసుకుని, అతని కుటుంబమంతా తుపాకీ పట్టి అడవి బాట పట్టారు.

విప్లవం కోసం తుపాకీ పట్టి అడవి బాట..

నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం కొండపల్లి సీతారామయ్య నాయకత్వంలో తెలంగాణ ప్రాంతంలో నక్సలైట్ల కార్యకలాపాలు జోరుగా సాగుతున్న కాలంలో, నక్సలైట్ దళ నాయకుడు జగన్ అలియాస్ శీలం నరేష్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా సదాశివ్ నగర్ ఇస్రోజీవాడి గ్రామానికి తరచు వచ్చేవారు. భూస్వాముల ఆరాచకాలు, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ దోపిడీ, దొరల పెత్తనంపై నక్సలైట్లు ప్రజాకోర్టు పెట్టి పేదలకు న్యాయం చేసేవారు. అంతేకాదు... అదే గ్రామానికి చెందిన లోకేటి రాంచందర్ అలియాస్ స్వామి ముప్పై ఐదు సంవత్సరాల క్రితం విప్లవం కోసం తుపాకీ పట్టి అడవి బాట పట్టాడు.

ఎన్‌కౌంటర్ నుంచి తప్పించుకుని హీరోగా మారిన స్వామి

నిజామాబాద్ జిల్లాలో పీపుల్స్ వార్ పార్టీ జిల్లా కార్యదర్శి శంకర్ అలియాస్ మార్కండేయా ఆధ్వర్యంలో అంచెలంచెలుగా ఎదిగారు స్వామి. సిర్నాపల్లి దళ కమాండర్‌గా నక్సల్స్ కార్యకలాపాలు నిర్వహించారు. పోలీసులకు సవాల్ మారిన స్వామి దళం, జక్రాన్ పల్లి మండలం పడఖల్ గ్రామంలో గైండ్ల గంగారెడ్డి ఇంట్లో తలదాచుకుంటే, సమాచారం మేరకు పోలీసులు ఆ ఇంటిని చుట్టుముట్టారు. 1999లో పోలీసులు %-% స్వామి దళం మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో తోటి ఐదుగురు దళ సభ్యులు తుపాకీ తూటలకు బలయ్యారు. అయినా... ఆ ఇంటి చుట్టూ ఐదు వందల మంది పోలీసులు తుపాకీ తూటలు పేల్చుతూ చివరకు ఇంటిని పేల్చివేశారు. కానీ స్వామి పోలీసుల కళ్లు గప్పి తప్పించుకుని పారిపోయి హీరో అయ్యారు.

స్వామి కోసం కుటుంబీకులను వేధించిన పోలీసులు..

ఎన్‌కౌంటర్ నుంచి తప్పించుకున్న స్వామి హీరో అయ్యారు. పోలీసులు అతన్ని టార్గెట్ చేసి గాలింపు చర్యలు చేపట్టారు. దళ కమాండర్ స్వామిని అధిష్టాన వర్గం దండకారణ్యంకు పంపింది. అయితే... స్వామి భార్య సులోచనను పోలీసు స్టేషన్‌కు పిలిపించి, స్వామి లొంగిపోయేలా ఒత్తిడి తెచ్చారు. దీంతో తన భర్త స్వామిని స్ఫూర్తిగా తీసుకుని సులోచన దండకారణ్యంకు వెళ్లిపోయింది. ఆ తర్వాత పోలీసు వేధింపులతో పదిహేనేళ్ల లోపు స్వామి పిల్లలు లావణ్య, రమేష్ (కూతురు %-% కుమారుడు) తల్లిదండ్రుల బాట పట్టారు. లావణ్య భర్త డాక్టర్ అశోక్ పేరిట ఉన్న సందే గంగయ్య ఓదెల మండలం వాసి ఏ ఓ బి ఎన్కౌంటర్ మరణించారు

కుటుంబమంతా విప్లవ బాటలో... కానీ..?

నూతన ప్రజాస్వామ్యం కోసం దండకారణ్యంలో ఆదివాసులను సంఘటితం చేస్తున్న తరుణంలో స్వామి భార్య సులోచన ఆనారోగ్యంతో మరణించింది. అయినా... స్వామి, ఆయన కూతురు లావణ్య, కుమారుడు రమేష్ దండకారణ్యంలో ఉండి విప్లవోద్యమం కోసం పనిచేశారు. అయితే... దండకారణ్యంలో పోలీసు గాలింపు చర్యలు ఉధృతం కావడంతో స్వామి కూతురు లావణ్య పోలీసులకు దొరికి జైల్లో ఉంది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదేశాలతో పోలీసు బలగాలు జరిపిన ఎన్‌కౌంటర్‌లలో కేంద్ర కమిటీ సభ్యులను ఖతం చేయడంతో మల్లోజుల వేణుగోపాల్ లాంటి చాలా మంది లొంగిపోయారు.

ఇంకా తుపాకీ వదులని తండ్రి... లొంగిపోయిన కుమారుడు

నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం తుపాకీ పట్టిన స్వామి కుటుంబం మారిన పరిస్థితులలో తలో దిక్కు అయ్యారు. స్వామి భార్య సులోచన మరణించింది... అతని కూతురు లావణ్య పోలీసులకు పట్టుబడి జైల్లో ఉంది. కుమారుడు రమేష్ తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. కానీ... నమ్మిన సిద్ధాంతం కోసం స్వామి అలియాస్ రాంచందర్ ఇంకా దండకారణ్యంలో వెస్ట్ జోనల్ బ్యూరో సెక్రటరీగా పనిచేస్తున్నారు. ఏది ఏమైనా, స్వామి కుటుంబమంతా మావోయిస్టు ఉద్యమంలో పనిచేసినవారే... మారిన పరిస్థితులలో ఎక్కడెక్కడో అయ్యారు కదా?

### అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు

# ఎస్ జి ఎఫ్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



**చురకలు విలేఖరి,కరీంనగర్, డిసెంబర్, 04 :** క్రీడలలో చాలా లాభాలు ఉంటాయని ప్రధానంగా విద్యార్థులకు చాలా ఉపకరిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలకు ఎంపికైన సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేస్తూ మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోని శక్తివంతమైన క్రీడలలోబాస్కెట్బాల్ క్రీడా ఒకటని& విద్యార్థులకు అవగాహన కల్పించాలని వారు చెప్పారు.పాఠశాల స్థాయిలో విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ఎంపిక చేస్తున్నామని వారు తెలిపారు మరియు విద్యార్థులకు కావలసినటువంటి వనరులు సైతం కల్పించి వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీస్తున్నామని చెప్పారు ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించినటువంటి ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి బి. సిద్ధార్థ, 10వ తరగతి మరియు ముక్తహాసిని 9వ తరగతి అత్యుత్తమ ప్రతిభను కనబరచడమే కాకుండా కాకుండా జాతీయ స్థాయి పోటీలకు సైతం ఎంపిక అవ్వడం జరిగిందన్నారు.

# సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక

**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 4 :** సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ అన్నారు. గురువారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం, కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 157 మందికి కంటి పరీక్షలు చేయగా 34మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యతో సహా తరలి




వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ సుమారు 2943 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొడ్గం అంజిరెడ్డి,కోశాధికారి బెక్కం తిరుపతి,డయాబెటిక్ కోఆర్డినేటర్ బత్తిని భూమయ్య,డిసీలు మ్యాకల రమేష్,కాటి పెల్లి రామ్ రెడ్డి,లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,కొమ్ముల ఆదిరెడ్డి,దాసరి గంగాధర్, కట్కం కళ్యాణ్,గంట్యాల ప్రవీణ్,కనపర్తి శ్రీనివాస్, గ్రామీణ వైద్యులు మండలోజు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో ఎన్నికల విధులను నిర్వహించాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 4 :** ఎన్నికల విధులు కేటాయించిన నోడల్ అధికారులు పూర్తి అవగాహనతో,సమన్వయంతో పని చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రమేష్ లు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. రమేష్ జిల్లా నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో గ్రాను పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఆయా విభాగాలకు చెందిన నోడల్ అధికారులకు తగు సూచనలు చేస్తూ, సమన్వయంతో విధుల నిర్వహణ మరియు చేపట్టాల్సిన బాధ్యతాయుత పనులను తెలిపారు. జిల్లా నోడల్ అధికారులు ఎన్నికల విధులను పారదర్శకంగా,జవాబు దారితనంతో మరియు అంకితభావంతో పనిచేయాలన్నారు. మొదటి విడత ఎన్నికలు జరిగే 7మండలాల ఎంపిడివో లకు ఎన్నికల పట్ల బాధ్యతా యుతంగా



ఉండాలని, పోలింగ్ కేంద్రాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిసివో రఘువరన్, జిల్లా నోడల్ అధికారులు, ఎంపిడివోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దత్త జయంతి

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

గోదావరి తీరస్త ప్రాచీన పుణ్య క్షేత్రమైన ధర్మపురి క్షేత్రంలో గురు వారం దత్తాత్రేయ జయంతి వేడుకలు వైభవంగా, నయనానందంగా జరిగాయి. ప్రాచీన ఆర్ష విద్యా ప్రచార కేంద్రంగా, వేద సంస్కృతికి నిలయంగా అనాదిగా వినుతికెక్కిన, గోదావరి తీరంలో వెలసిన శ్రీ దత్తాత్రేయ దేవాలయంలో మార్గశిర పౌర్ణమి గురువారం పవిత్ర దినాన దత్తాత్రేయ జన్మతిథి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. త్రిమూర్తుల స్వరూపుడు, త్రిముఖ దేవుడు అయిన దత్తాత్రేయ దివ్యమంగళ పాలరాతి దర్శనామూర్తి గల ఈ దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా, దత్త జయంతి వేడుకల్లో భాగంగా వంశపారంపర్య అర్చకులు ద్యారం గిరీష్, నిరంజన్, గురు ప్రసాద్, ప్రదీప్,గణేష్, అశ్విన్, ఆత్రేయ, కశోజ్జల శేఖర్ శర్మ, బాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో స్థానిక వేద విధులు తాడూరు బలరామ శర్మ, సంగన భట్ల దిలీప్ శర్మ, పనతుల వెంకటరమణ శర్మ ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం పంచోపనిషత్ నమక చమక రుగ్వేద పవమాన సూక్త



ఉపనిషత్ వేదోచ్చరణల మధ్య మహన్యాస పూర్వక రుద్రాభిషేక పూజలు సాయంత్రం 5 గంటల నుండి దివ్యదర్శనం, మహిళలచే గురు చరిత్ర పారాయణం,రాత్రి 7 గంటలకు తొట్టి ఉత్సవం, 9 గంటలకు వేద పండితులచే వేద ఘోష, మహామంత్ర పుష్పం, తీర్థప్రసాద వితరణం, మహాదాశీర్వచనం, 10 గంటలకు సుప్రసిద్ధ పండితులు కోరిడే విశ్వనాథ్ శర్మ గురుచరిత్ర, పురాణ కాలక్షేపం అనంతరం సంగీత విభావరి కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయంలో భక్తులు రాత్రంతా భగవన్నామ స్మరణతో జాగరణ చేశారు.

ఉదయాత్పూర్వం నుండి గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించిన భక్తజనం తీరాననే ఉన్న దత్త ఆలయంలో దైవ దర్శనాలు చేసుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ లో దత్తాత్రేయ హవన కార్యక్రమం



ఘనంగా నిర్వహించారు.

**రామలింగేశ్వరాలయంలో..**

లక్ష్మీనర్సింహస్వామి దేవస్థాన పరిధిలోని రామలింగేశ్వరాలయంలో దివంగత రొట్టె బాలకిష్టయ్య-భాగ్యలక్ష్మి మరియు శ్రీనివాస్-సరిత కుటుంబీకులచే ప్రతిష్ఠిత దత్త మందిరంలో గురు వారం నవరాత్రి వేడుకల ముగింపు, దత్త జయంతి కార్యక్రమాలను పాలేపు ప్రవీణ్ శర్మ, దేవళ్ల విశ్వనాథ శర్మ ఘనంగా నిర్వహించారు.

**క్షేత్రంలో భక్తజన సందోహం**

ధర్మపురి క్షేత్రం గురు వారం భక్తజన సందోహంతో కళకళ లాడింది. అత్రి, అనసూయలకు త్రిమూర్తుల అంశతో ఆరుచేతులు, మూడు తలలు-నడిమి విష్ణువు-కుడిది శివుడు, ఎడమది బ్రహ్మ శిరములతో గొప్ప సన్యాసైన దత్తత్రేయుడు మార్గశిర శుక్ల చతుర్దశి కృత్తిక నక్షత్రంలో జన్మించడం జరిగింది. గురు వారం పౌర్ణమి కలిసి వచ్చిన వేళ, దూరప్రాంత భక్తులు స్థానికులు గోదావరిలో మంగళస్నానాలు ఆచారించి, దైవదర్శనాలు చేసుకున్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జగిత్యాల డీఎస్పీ




**చురకలు విలేకరి, ఎండపల్లి, డిసెంబర్ 4 :** ధర్మపురి నియోజకవర్గంలో జరుగుతున్న మూడో విడత స్థానిక ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయి. జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ గురువారం ఎండపల్లి మండలంలోని ఎండపల్లి నామినేషన్ సెంటర్, రాజారంపల్లి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. నామినేషన్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, పోలీసు సిబ్బంది విధులను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు నెలకొనకుండా ముందస్తు చర్యల భాగంగా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ రఘుచందర్ తెలిపారు. ఈ సందర్శనలో ధర్మపురి సీఐ నరసింహారెడ్డి, వెల్లటూర్ ఎస్సై పి. ఉదయ్ కుమార్, ధర్మపురి ఎస్సై రవీందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కళాశాలలో మత ప్రచారం నిర్వహించవద్దు



**చురకలు విలేకరి, కోరుట్ల, డిసెంబర్ 4 :** కోరుట్ల వెటర్నరీ కళాశాలలో మత ప్రచారం నిర్వహించవద్దని కోరుతూ గురువారం భజరంగ్ దళ్, విజేపి నాయకులు కళాశాల డీన్ శ్రీనివాస్కు వినతిపత్రం అందించారు. గురువారం వారు మాట్లాడుతూ వెటర్నరీ కళాశాల క్యాంపస్లో క్రిస్మస్ వేడుకల నిర్వహణ, అన్యామత ప్రచారం చేయడం నిర్వహించడం సరికాదన్నారు. కళాశాలలో ఏవరైనా మత ప్రచారాలు నిర్వహిస్తే ముట్టడి కార్యక్రమాలు చేపడుతామన్నారు. క్రిస్మస్ వేడుకల పేరిట అన్యామత ప్రచారం చేస్తున్నారని, కళాశాలల్లో సాదాసీదాగా వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ నాయకుడు రోహిత్, మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్, నాయకులు కళ్యాణ్, రాజు, విఘ్నేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిసి,కంట్రోల్ రూం కేంద్రం పరిశీలన



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,డిసెంబర్ 4 :** జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ఎంసిఎంసి, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ రూం, ఎంసిసి కంట్రోల్ రూం కేంద్రాన్ని గురువారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఫిర్యాదులకు తక్షణ ప్రతిస్పందన అవసరమని, ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా,నిష్పాక్షికంగా మరియు శాంతియుతంగా జరిగేలా మోడల్. ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని తెలిపారు. ఫిర్యాదు రిజిస్టర్లు, డాక్యుమెంటేషన్ మరియు రియల్-టైమ్ మానిటరింగ్ సిస్టమ్లలను సమీక్షించారు. వాటి పనితీరు,సత్వర ఫిర్యాదుల పరిష్కారంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంసిసి,కంట్రోల్ రూమ్,ఎంసిఎంసి సభ్యులు కంట్రోల్ రూమ్ ద్వారా అందిన అన్ని ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుంటున్నామని,అవసరమైన చర్యల కోసం అప్రమత్తం చేస్తున్నామని వివరించారు. ఈ పరిశీలనలో డిపివో రఘువరన్, ఎంసిఎంసి నోడల్ అధికారి పి.నరేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత**



**చురకలు విలేకరి, బీర్పూర్, డిసెంబర్ 4 :** ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత అన్నారు. గురువారం బీర్ పూర్ మండలంలోని తుంగూరు, కొల్వాయి మరియు తాళ్ల ధర్మారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే వరి ధాన్యంపై ప్రభుత్వ నిబంధనల మేరకు తేమశాతం తప్పనిసరిగా పరిశీలించి, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోళ్ళు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వాహనాల ద్వారా తక్షణమే రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్లస్టర్ అధికారులకు కేటాయించిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన బరువు యంత్రాల నిర్వహణ, ధాన్యం కొనుగోళ్లు వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ పరిశీలనలో బీర్ పూర్ ఎమ్మార్వో బి.సుజాత,సివిల్ సప్లయ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగట్టు అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు అధికారుల నిర్లక్ష్యం

**-స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు కరువు**

**-ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు**



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

శంకరపట్నం మండలంలో వరంగల్ - కరీంనగర్ నేషనల్ హైవే రహదారిపై ఉన్న కొత్తగట్టు గ్రామ అభివృద్ధిపై అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చూపుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగట్టులోనే ప్రసిద్ధ శ్రీ మత్స్య గిరింద్రస్వామి దేవాలయం ఉంది. అయితే గ్రామంలో ఇప్పటికి సిసి రోడ్ల నిర్మాణం కాలేదు. ప్రజలకు సరిపోయినంత తాగునీటి సరఫరా కూడా కావడం లేదు. గ్రామంలో మౌలిక సదుపాయాలపై, అలాగే సౌకర్యాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిపెట్టడంలేదు. దీంతో ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా గ్రామాభివృద్ధి ఉంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో శ్మశానవాటిక నిర్మించి నప్పటికీ అక్కడికి రోడ్డు వేయడం మరిచారు. అలాగే అక్కడ నీటి సౌకర్యం, కనీస వసతులు కూడా లేవు. దీంతో గ్రామంలో ఎవరైనా మృతిచెందితే అంతిమ సంస్కారాలు నిర్వహించడంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు కొత్తగట్టు గ్రామ అభివృద్ధిపై దృష్టిపెట్టి సమస్యలు పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఎన్నికల కోడ్‌పై ప్రజలకు అవగాహన సదస్సు

**-స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు**

**-గ్రామ పంచాయతీ ఎన్నికలలో పటిష్ట బందోబస్తు :**

**-పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 4 :** రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునేలా పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ముందస్తు భద్రత చర్యలలో భాగంగా ముత్తారం పోలీస్ ఆధ్వర్యంలో ఖమ్మం పల్లి, ఓడేడు, అడవి శ్రీరాంపూర్, కేసనపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎన్నికల కోడ్) పై అవగాహన కార్యక్రమం ఈ కార్యక్రమాన్ని ముత్తారం ఎస్ ఐ రవి కుమార్, సిబ్బంది తో కలిసి గ్రామాల వారీగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలు, అభ్యర్థులు, పార్టీ ప్రతినిధులకు యువత కు ప్రత్యేకంగా ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాలు వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.... ఎన్నికల సందర్భంగా ఎటువంటి ఆరోపణలకు, గొడవలకు, అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ఎన్నికలు జరగాలని దానికి అందరూ పోలీస్ వారికీ సహకరించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అమలు చేస్తూ, ప్రచారాలు సమయంలో, పోలింగ్ ను ముందురోజు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. పెద్దపల్లి జోన్ పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల వాటి ఎన్నికల షెడ్యూల్ ప్రకారం పటిష్టమైన బందోబస్తులు నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల సమయంలో పాటించాల్సిన నిబంధనలు, నిషేధిత చర్యలు, డబ్బు/మద్యం పంపిణీ, బెదిరింపులు, పోలింగ్ బూత్ ల వద్ద ప్రభావం చూపే చర్యలు, సామాజిక మాధ్యమాల దుర్వినియోగం వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు. ఎలాంటి అక్రమ చట్ట వ్యతిరేకమైన, ఎన్నికల ఉల్లంఘన చర్యలు జరిగిన వెంటనే డయాల్ 100, స్థానిక పోలీస్ కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు కోరారు. ఎవ్వరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకుని దాడులకు గొడవలకు పాల్పడడం చేయకూడదు అన్నారు. అభ్యర్థులు, మద్దతుదారులు శాంతి భద్రతలను కాపాడుతూ ఎన్నికల చట్టాలను గౌరవించాలి అని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో అల్లర్లు, హింసాత్మక చర్యలు, ప్రతిష్టాభంగ ప్రచారాలు చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఇతరుల మనోభావాలను దెబ్బ తీసేలా సోషల్ మీడియాలో ప్రసారం చేస్తే కేసులు నమోదు చేస్తామని, సోషల్ మీడియా ద్వారా హానికరమైన ఉద్రిక్తతలకు దారి తీసే పోస్టులు షేర్ చేసిన కూడా బాధ్యులపై చర్యలు తప్పమన్నారు. రాత్రి వేళలో గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించవద్దని..నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని సూచించారు. డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ మడత. రమేష్, మంథని సీఐ బి. రాజు, ముత్తారం ఎస్ ఐ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విజేత యూత్ నూతన కార్యవర్గ ఎన్నిక

**చురకలు విలేకరి,రాయికల్, డిసెంబర్ 4 :** రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో విజేత యూత్ స్పోర్ట్స్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మామిడాల నాగరాజు, ఉపాధ్యక్షులుగా ఏనుగు రాజారెడ్డి, కార్యదర్శిగా చిట్టెటి ప్రతాప్ రెడ్డి, కోశాధికారి గా చిట్టేటి రఘునందన్ రెడ్డిలు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎల్లాల నాగరాజు, గుండోజి నరేష్, వెంకట్ రెడ్డి రంజిత్, సంకోజి శేఖర్, బాలసాని సంతోష్, ముఖ్య సలహాదారులుగా మంగళారపు ఆనంద్, ఎలేటి శ్రీనివాస్ రెడ్డి, గుర్రం మహేందర్, కోమటిరెడ్డి కృష్ణారెడ్డిలను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు నాగరాజ్ మాట్లాడుతూ సభ్యుల సమన్వయముతో యూత్ అభివృధికి కృషి చేస్తానని అన్నారు.

## ఆపన్న హస్తం అందించి ఆదుకోండి



**చురకలు విలేకరి,గొల్లపల్లి, డిసెంబర్ 4 :** గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామానికి చెందిన వాలీబాల్ క్రీడాకారుడు దాసరి విజయ్ బుధవారం గ్రౌండ్ వాలీబాల్ ఫ్రెండ్లిప్ మ్యాచ్ ఆడుతూ తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో దాసరి విజయ్ చేయి విరిగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విజయ్ తండ్రి 8 నెలల క్రితం మృతి చెందాడని, ప్రస్తుతం విజయ్ కుటుంబసభ్యులు ఆస్పత్రి ఖర్చులు, ఆపరేషన్ ఖర్చులను భరించేస్థితిలో లేరని, విజయ్ కు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. దాతలు స్పందించి ఫోన్ ప్లే. గూగుల్ పే ద్వారా సహాయం అందించాలని, 9573062105 నంబర్ను సంప్రదించాలని గ్రామస్తులు పేర్కొన్నారు.

## కొనసాగుతున్న మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు

**చురకలు విలేఖరి,పెగడపల్లి,డిసెంబర్ 04 :** జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు, 216 వార్డ్ మెంబర్లకు ఎన్నికలు నిర్వహించనుండగా, గురువారం కూడా ప్రారంభమైన నామినేషన్ల పత్రాల దాఖలులో ఆశావహుల సందడి నెలకొంది. పెగడపల్లి మండల పరిధిలోని ఎనిమిది క్లస్టర్ నామినేషన్ కేంద్రాలలో గురువారం 34 మంది అభ్యర్థులు సర్పంచి పదవి కొరకు నామినేషన్ దాఖలు చేసినట్లు, 137 మంది అభ్యర్థులు వార్డ్ మెంబర్ పదవుల కొరకు నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు పెగడపల్లి ఎంపీడీఓ ప్రేమ్ సాగర్ గురువారం సాయంత్రం తెలిపారు. బుధవారం, గురువారం రోజులతో కలిపి సర్పంచ్ స్థానాలకు 76 నామినేషన్లు, వార్డ్ మెంబర్ స్థానాలకు 214 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి అవాంతరాలు కలిగించొద్దు

**-నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన మల్యాల సిఐ నీలం రవి**



**చురకలు విలేఖరి, పెగడపల్లి డిసెంబర్ 04 :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి అవాంతరాలు కలిగించొద్దని మల్యాల సిఐ నీలం రవి సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్స్ సందర్భంగా జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండల కేంద్రంలోని నామినేషన్స్ క్లస్టర్ కేంద్రాన్ని మల్యాల సీఐ నీలం రవి, పెగడపల్లి ఎస్ఐ ఇ. కిరణ్ కుమార్ గురువారం పరిశీలించారు. నామినేషన్లు స్వీకరిస్తున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన శ్రీ దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవాలు

**-స్వామివారిని దర్శించుకుని పునీతులైన భక్తులు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 4 :** మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహించిన ఈ ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. ఆలయ అర్చకులు కొల్లారపు వెంకటరాజం, దత్తులు ఉదయం స్వామివారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం ఘనంగా పూజలు చేశారు. వేలాది సంఖ్యలో భక్తులు ఆలయంకు తరలి రావడంతో పండుగ వాతావరణ నెలకొంది. చివరి రోజున అన్నదాన కార్యక్రమాన్ని లోకే మనోహర్, శరత్, మంథని రాహుల్ ఏర్పాటు చేశారు.

**శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో పుష్పాభిషేకం :**

శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మహా పుష్పాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు సాయిబాబాను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామడుగు సాయి శ్రీనివాస్, ఆలయ నిర్వాహకులు మహావాది జలజ సత్యనారాయణ, పనకంటి మురళీధర్, లోకి మనోహర్, మారుపాక సత్యనారాయణ, తల్లం శ్రీనివాస్ తో పాటు భక్తులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**-కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అంతేర్పుల కనకరాజునే అత్యధిక మెజార్టీతో గెలిపించండి**

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 04 :** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్నాం.గ్రామాలన్నీ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి అన్నారు.ఎల్లారెడ్డిపేట గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంతేర్పుల కనకరాజు, బిసి జనరల్ కు కేటాయించిన పదవ వార్డ్ అభ్యర్థి బండారి బాలిరెడ్డిలు గురువారం నామినేషన్ వేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అంతేర్పుల కనకరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అందరినీ కలుపుకొని పోయే మంచి మనసున్న వ్యక్తి కనకరాజని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అంతేర్పుల కనకరాజు మాట్లాడుతూ గ్రామంలోని అన్ని కులాలవారు తనను 14 వార్డులలో వార్డు సభ్యులను ఆదరించి ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా బీసీ జనరల్ కు కేటాయించిన పదవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండారి బాలిరెడ్డి మాట్లాడుతూ పదవ వార్డులో తనను వార్డు మెంబర్‌గా గెలిపిస్తే వార్డులో ప్రధానంగా రోడ్లు మురికి కాలువల సమస్య తీవ్రంగా ఉందని దానిని ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు, ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని ఆయన అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్ బాయి, ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్ని బాబు ,కాంగ్రెస్ పార్టీ నుండి వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న భాగ్యలక్ష్మి, అంతేర్పుల గోపాల్, అఫ్జల్, గంట బుచ్చాగౌడు , కాంగ్రెస్ పార్టీ నాయకులు మేఘ నరసయ్య, పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్, మెండే శ్రీనివాస్ యాదవ్, పుల్లాయ్యగారి తిరుపతి గౌడ్ చందనం శంకర్, కిష్టయ్య, గోలి పెల్లి ప్రతాప్ రెడ్డి సోషల్ మీడియా ఇన్చార్జి ఇలియాస్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

# వెలిచాల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్ అభ్యర్థి

**చురకలు విలేఖరి,కరీంనగర్, డిసెంబర్,04 :** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం కొత్తపల్లి మండలం బద్దిపల్లి స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి తాండ్ర రాజశేఖర్, పలువురు యువకులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సర్పంచ్ అభ్యర్థి రాజశేఖర్ తో పాటు యువకులకు రాజేందర్ రావు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావ్ మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గంలో యువతీ యువకులు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులను సర్పంచులుగా గెలిపించేందుకు కష్టపడి పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో యువత ముందుండి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని తద్వారా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపులో కీలకంగా వ్యవహరించాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పై నమ్మకంతో పార్టీలో చేరిన తాండ్ర రాజశేఖర్ తో పాటు యువకులకు రాజేందర్రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పల్లెలు అభివృద్ధి చెందుతేనే జిల్లా రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని రాజేందర్ రావు పేర్కొన్నారు. గ్రామాల్లో అభివృద్ధిని అడ్డుకునే వారిని ఎన్నికల్లో ఓడించాలనీ, అభివృద్ధిని ఆకాంక్షించి పనిచేసే వారిని గెలిపించాలని సూచించారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు సర్పంచులుగా ఎన్నికైతే ఆయా గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి



చెందుతాయని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజేందర్రావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి తాండ్ర రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో వెలిచాల రాజేందర్రావు ఆధ్వర్యంలో చేరానని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రాజేంద్ర రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని), డిసెంబర్ 4 :** మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థిక స్వాలంభన సాధించాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ రూరల్ మేనేజర్ సాదినేని కవిరాజు అన్నారు.గురువారం మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీలో అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉష శిలాయి స్కూల్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని,మహిళలు మరొకరిపై ఆధారపడకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.శిక్షణ శిక్షణ పొందిన ప్రతి ఒక్క మహిళా పారిశ్రామికవేత్తలుగా ఉద్యమ్ (ఎం ఎస్ ఎం ఈ) రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా 30మంది మహిళలకు కుట్టు శిక్షణ ధ్రువీకరణ పత్రాలు ట్రైనింగ్ మెటీరియల్,బోర్డులు అందజేశారు.ఈ కార్యక్రమానికి అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్ అధ్యక్షత వహించగా కుట్టు శిక్షకురాలు అజ్మీరా షారోన్,అంకరి పద్మజాతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎన్సీసీ శిబిర ముగింపు వేడుకలో మేజిక్ రాజా బృందం సందడి

**-అలరించిన ఇంద్రజాలం,మాట్లాడే బొమ్మ ప్రదర్శనలు**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 4 :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో నవంబర్ 24 నుండి డిసెంబర్ 3 వరకు గత పది రోజులుగా నిర్వహిస్తున్న ఎన్సీసీ క్యాడెట్ లకు శిక్షణా శిబిరం బుధవారం ఘనంగా ముగిసింది. ముగింపు వేడుకలలో స్థానిక కళాకారులు,బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజా బృందం సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించింది. ఆనందం, ఆశ్చర్యకర ప్రదర్శనలతో నవ్వుల పువ్వులు పూయించింది. కరీంనగర్ కు చెందిన ఇంద్రజాలికులు యతిరాజ్, మల్లేశం ప్రదర్శించిన ఇంద్రజాలం విద్యార్థులను సంభ్రమాశ్చర్యంలో ముంచగా.. మేజిక్ రాజా ప్రదర్శించిన మాట్లాడే బొమ్మ వారిని నవ్వుల్లో తేల్చింది. కాగడాలను కర్రలుగా, కర్రలను సిల్క్ గా మార్చడం, గాలిలోనుండి కరెన్సీ, పూలు, గొడుగులు, పావురాలను సృష్టించడం, ఇలా గంట పాటు నాన్ స్టాప్ గా సాగిన మేజిక్.. క్యాడెట్లను కనురెప్ప వేయడం మర్చిపోయేలా చేయగా.. అనంతరం మేజిక్ రాజా ప్రదర్శించిన మాట్లాడే బొమ్మ తన జోక్స్.. పంచ్ లతో పొట్టచెక్కలయ్యేలా నవ్వించింది. ఈ సందర్భంగా ఎన్సీసీ అధికారులు మాట్లాడుతూ గత పది రోజుల కఠోర శిక్షణతో అలసిపోయిన క్యాడెట్లకు ఆటవిడుపుగా చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించారని మేజిక్ రాజా బృందాన్ని అభినందించారు. అనంతరం క్యాడెట్లు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

## ధ్యానం,యోగ సాధనపై అవగాహన



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 04 :** వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం శ్రీరామచంద్ర మిషన్ ఆర్ట్ ఫుల్ లెస్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ధ్యానం యోగ సాధన చేయడం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..విద్యార్థులు మానసిక ఒత్తిడిని తట్టుకోవాలంటే తప్పనిసరిగా ఏకాగ్రతతో ధ్యానం యోగ నేర్చుకోవాలని అన్నారు.విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలంటే యోగా ధ్యానం ఎంతో ఉపయోగపడుతుందని,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఇంచార్జి రాజు,రామ్మోహన్ భాస్కర్,స్టూడెంట్ కౌన్సిలర్,కే.శోభన్ బాబు, మల్లేశ్వరి ,సునీత,కత్తెర శాల,రవీందర్ జైపాల్ రెడ్డి,కల్పన,కరుణ, శైలజ,సుమలత, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రత

**-సీపీ గౌష్ ఆలం పర్యవేక్షణ**
**-నామినేషన్ కేంద్రాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్ల పరిశీలన**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, డిసెంబర్ 4 :** కరీంనగర్ జిల్లాలో మూడు దశల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీసు కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా, మూడవ విడత నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద మరియు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను సీపీ గురువారం నాడు స్వయంగా పర్యవేక్షించారు.

**భద్రతా ఏర్పాట్లు**

మూడవ విడత ఎన్నికలు జరగనున్న వీణవంక,జమ్మికుంట, హుజురాబాద్,ఇల్లందుకుంట,సైదాపూర్ మండలాల్లో నిన్నటి నుండి ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ గౌష్ ఆలం తెలిపారు. నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు ఏర్పాట్లను ఆయన తనిఖీ చేశారు.

**సమస్యాత్మక కేంద్రాల పరిశీలన**

ఎన్నికలు సజావుగా సాగేందుకు వీలుగా, సీపీ పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. వీణవంక మండలంలోని చల్లూరు, మామిడాలపల్లిబీ జమ్మికుంట పరిధిలోని జగ్గయ్యపేట,వల్భాపూర్‌బీ ఇల్లందుకుంట మండలంలోని నాగంపేట,టేకుర్తిబీ హుజురాబాద్ మండలంలోని పెద్దపాపయ్యపల్లి, చిన్నపాపయ్యపల్లి వంటి పలు గ్రామాల పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ రోజు ఈ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలను మోహరించి, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు.

**రౌడీషీటర్లకు సీపీ హెచ్చరిక**

శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిపై కఠిన చర్యలు: ఎన్నికల నేపథ్యంలో పలువురు రౌడీషీటర్ల ఇళ్లకు స్వయంగా వెళ్లి సీపీ గౌష్ ఆలం హెచ్చరించారు. ఎన్నికల్లో ఎటువంటి శాంతిభద్రతలకు విఘాతం కలిగించకూడదని, సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**బైండోవర్ చర్యలు:** ఎన్నికల నియమావళి (Model Code of Conduct) అమల్లోకి వచ్చినందున, గతంలో నేర చరిత్ర ఉన్న ఎన్నికల నేరస్థులను బైండోవర్ చేస్తున్నట్లు సీపీ తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిసరాలు కవర్ అయ్యేలా సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని అధికారులకు సీపీ సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ పర్యవేక్షణలో హుజురాబాద్ ఏసీపీ మాధవి, ఇన్స్పెక్టర్లు లక్ష్మీనారాయణ, కరుణాకర్, రామకృష్ణ, ఎస్సైలు ఆవుల తిరుపతి, క్రాంతికుమార్ లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హిజ్రాలతో సర్పంచ్ అభ్యర్థి ప్రత్యేక పూజలు

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ డిసెంబర్ 04 :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మహాత్మా నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేస్తున్న నల్ల నాగరాణి అలియాస్ దేవిక,వెంకటేష్, గ్రామ సమీపంలో గల శ్రీ దత్తాత్రేయ ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఇటీవల మహాత్మ నగర్ సర్పంచిగా నల్ల నాగరాణి దేవిక నామినేషన్ దాఖలు చేయగా గురువారం ముత్తయిదులకు బొట్టుపెట్టి సర్పంచిగా విద్యావంతురాలిన తనను గెలిపించాలని ప్రచారం షురూ చేశారు. తనను గ్రామస్తులు ఆశీర్వదించి ఆదరించి గెలిపిస్తే గ్రామంలో సిసి రోడ్ల, తో పాటు డ్రైనేజీ, వ్యవస్థను మారుస్తానని అలాగే యువకులకు జిమ్ము, సెంటర్ను ఏర్పాటు చేస్తానని క్రీడా గ్రౌండ్,ను చేపిస్తానని తెలిపారు.గత కొన్ని ఏళ్లుగా గతంలో ఏ పాలకులు చేయలేని అభివృద్ధిని చేసి చూపిస్తానని స్పష్టం చేశారు.చదువుకున్న విద్యావంతులకు ఓటేసి తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే దిశగా పాటుపడాలని యువత ఆలోచించి



ఓటు వేయాలని కోరారు. మందుకు నోటుకు బానిసైతే తమ గ్రామాభివృద్ధి కుంటుపడుతుందని అలా కాకుండా నిజాయితీగా తమ ఓటు హక్కును వినియోగించుఉన్నప్పుడే గ్రామ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భావిక, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోండి

**-గవర్నర్‌కు డబ్ల్యూజేఐ వినతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్,04 :** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర శాఖ గురువారం గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ దృష్టికి దృష్టికి తీసుకెళ్ళింది. యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్,అధ్యక్షుడు రాణా ప్రతాప్ (రజ్జు భయ్యు),ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్,కార్యదర్శి శివనాధుని ప్రమోద్ కుమార్,కప్పర ప్రసాద్, తదితరులతో కూడిన ప్రతినిధి బృందం గురువారం లోకభవన్‌లో గవర్నర్‌ను కలసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించింది.రాష్ట్రంలోని జర్నలిస్టులకు సంబంధించి అక్రిడికేషన్ల జారి ప్రక్రియలో రెండేళ్లుగా జరుగుతున్న జాప్యాన్ని యూనియన్ ప్రతినిధి బృందం గవర్నర్ దృష్టికి తీసుకువచ్చింది.ఇటీవల కేంద్ర ప్రభుత్వం 219 కార్మిక చట్టాల స్థానంలో తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లలో ఎలక్ట్రానిక్,డిజిటల్,వెబ్ మీడియాకు అవకాశం కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపింది.తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ పాలసీలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు డిజిటల్,వెబ్ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని కోరింది.ఆరోగ్య బీమా అమలులో అంతులేని నిర్లక్ష్యం గ్రామీణ జర్నలిస్టులకు శాపంగా పరిణమించిందని యూనియన్ నేతలు గవర్నర్ ద్రుష్టికి తెచ్చారు. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం హెల్త్ కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యలు ఏళ్ళ తరబడి కొలిక్కి రాకపోవడం వల్ల జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరడం లేదన్నారు. ఈ విషయంలో సత్వర నిర్ణయంతీసుకునే విధంగా ప్రభుత్వానికి సూచన చేయాలని కోరారు.హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు మెట్రోలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు.అదే విధంగా జాతీయ రహదారులపై టోల్ ప్లాజాల వద్ద జర్నలిస్టులకు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వెలువడుతున్న స్థానిక దినపత్రికల మనుగడ కోసం సమాచార శాఖ కార్యాలయంలో ఎన్ ప్యానల్ మెంట్ వేగవంతం చేయాలని, అర్హత గల పత్రికల ఎన్ ప్యానల్ మెంట్ పూర్తి చేస్తూ,పెరిగిన ధరలకు అనుగుణంగా వాటి రేట్ కార్డు పెంచాలని కోరారు.

## ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు దుర్మరణం

**-వెంకటాపూర్ శివారులో ఘటన**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 04 :** ట్రాక్టర్ నడుపుతూ వెనకాల కేజీవిల్ ఊడిపోవడంతో వెనకాలకు చూసే క్రమంలో ట్రాక్టర్ పొలంలో పల్టీ కావడంతోస్పాట్లోనేఒకరుదుర్మరణం చెందిన ఘటన చోటుచేసుకుంది.ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన గడ్డం జితేందర్ ఇవాళ ట్రాక్టర్ కేజ్విల్ తో పొలం దున్నుతుండగా రైతు వేదిక సమీపంలోని ఓ పొలంలో కేజ్విల్ ఊడిపోవడంతో జితేందర్ వెనక్కి చూసే క్రమంలో ట్రాక్టర్ పెను ప్రమాదానికి గురై పల్టీ కొట్టడంతో అక్కడికక్కడే చనిపోయినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పకడ్బందీగా ఎన్నికల నిబంధనలు అమలు చేయాలి

**-పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 04 :** మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా వీణవంక మండలంలోనీ పోలింగ్ కేంద్రాలను, నామినేషన్ కేంద్రాలను గురువారం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సందర్శించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనలు పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసులకు ఆదేశించారు.సీ సీ కెమెరాల ను పకడ్బందీగా ఎన్నికల నిబంధనలను అమలు చేయాలని సూచించారు.వీరి వెంట ఏసీపీ మాధవి,సీఐ లక్ష్మీనారాయణ ఎస్ఐ తిరుపతి ఉన్నారు.

## గ్రామీణ ప్రాంత ఆవశ్యకతపై అవగాహన

**-పిఆర్ఏ చేసిన చైతన్య విశ్వవిద్యాలయం అగ్రికల్చరల్ విద్యార్థులు**




**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 04 :** హనుమకొండ చైతన్య విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ విద్యార్థులు గురువారం వీణవంక మండల కేంద్రంలో పి ఆర్ ఏ చేశారు.ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతం ఆవశ్యకత పై గ్రామీణ ప్రాంతంలోని రైతుల వద్దకు వెళ్లి ఏ పంటలు సాగు చేస్తారనేది. తెలుసుకోవడం జరిగింది.ఈ ప్రాంతంలో ఎక్కువగా వరి సాగు చేస్తారని తెలిపారు.వీణవంక గ్రామంలోని ముఖ్య కూడలిలను డ్రాయింగ్ వేసి గ్రామ ప్రజలకు వివరించారు. ఈ ప్రాంతంలో నీటి నిల్వ ఎక్కువగా ఉంటుంది. అందుకోసమే వరి సాగును ఎక్కువ చేస్తారని విద్యార్థులు తెలియజేశారు. పత్తి ఇతర పంటలు తక్కువగా సాగు చేస్తారు.ఈ కార్యక్రమంలో మహేష్,విష్ణు వర్ధన్,అంజలి,విద్యార్థులు స్నేహ,కీర్తన,అక్షయ,ప్రజ్ఞ,వినీత,మధులత, సౌజన్య, శైలజ,నవీన గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోర్టు స్థల వివాదం చుట్టూ రాజకీయ కుట్ర

**-బార్ అసోసియేషన్‌కు నేనే అధ్యక్షుడిని**
**-అధ్యక్షుడి సస్పెన్షన్ చట్ట విరుద్ధం**
**-బార్ అసోసియేషన్ అధ్యక్షులు లకిడి భాస్కర్**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, డిసెంబర్ 4 :** బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి భాస్కర్‌ను తొలగిస్తూ కొందరు కార్యవర్గ సభ్యులు, ప్రధాన కార్యదర్శి కలిసి చేపట్టిన అవిశ్వాస తీర్మానం, సస్పెన్షన్ ప్రక్రియపై తీవ్ర దుమారం చెలరేగింది. ఇది పూర్తిగా అక్రమం అని అసోసియేషన్ బైలాకు విరుద్ధమని అధ్యక్షుడు లకిడి భాస్కర్ స్పష్టం చేశారు. జిల్లా కోర్టు స్థలం కేటాయింపు వివాదాన్ని అడ్డుపెట్టుకుని కొందరు సీనియర్ సభ్యులు తనపై రాజకీయ కుట్ర పన్నుతున్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కోర్టు వద్ద సీనియర్ సభ్యులు దొంతి కిష్టయ్య, కోశాధికారి గౌరిశెట్టి సత్యనారాయణ, లైబ్రరీ సెక్రెటరీ పుట్ట రవితో కలిసి మీడియాతో మాట్లాడుతూ జిల్లా కోర్టు భవనం కోసం కన్నాల వద్ద స్థలం కేటాయింపును గతంలో వ్యతిరేకించామని, పెద్దపల్లిలో స్థలం దొరకకపోవడంతోనే ప్రభుత్వం రాఘవపూర్ వద్ద 10 ఎకరాలు కేటాయించిందన్నారు. ఇది 114 మంది సభ్యుల సంతకాలతో 2023 లోనే ఆమోదించబడిందని వివరించారు. ఈ వివాదం కారణంగా కోర్టు భవనం కోసం మంజూరైన రూ. 81 కోట్ల నిధులు వెనక్కిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తన వరుస విజయాలను జీర్ణించుకోలేని కొందరు తాను బలహీన వర్గాల నుంచి వచ్చాననే ఏకైక కారణంతో అణగదొక్కాలని చూస్తున్నారని, తనపై అవిశ్వాసం బైలాలో లేదని, తాను మార్చి 31 వరకు అధ్యక్షుడినే అని తేల్చి చెప్పారు. ఈ అక్రమ చర్యకు పాల్పడిన వారిపై హైకోర్టులో లీగల్ చర్యలు తీసుకుంటానని, ఇప్పటికే బార్ కౌన్సిల్‌కు, డీజేకు ఫిర్యాదు చేశానని ప్రకటించారు. అనంతరం సీనియర్ సభ్యులు దొంతి కిష్టయ్య, గౌరిశెట్టి సత్యనారాయణ, పుట్ట రవి మాట్లాడుతూ కార్యవర్గ సభ్యులు తీసుకున్న సస్పెన్షన్ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని,అడ్వకేట్ యాక్ట్‌కు వ్యతిరేకమని అన్నారు. అధ్యక్షుడిని సస్పెండ్ చేసే లేదా సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం కార్యవర్గానికి లేదని స్పష్టం చేశారు.కొత్త కోర్టు కాంప్లెక్స్ కోసం రాఘవపూర్‌ను ఎంచుకున్న నిర్ణయం హైకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా తీసుకున్న మంచి నిర్ణయమని, ఈ తీర్మానంపై ప్రస్తుతానికి వ్యతిరేకిస్తున్న సభ్యులు కూడా గతంలో సంతకాలు చేశారని తెలిపారు. ఈ చర్యలన్నీ అధ్యక్షుడిని లక్ష్యంగా చేసుకుని చేస్తున్నారని, పెద్దపల్లి బార్ అసోసియేషన్ చరిత్రలో అధ్యక్షుడిని ఈ విధంగా తొలగించడం ఇదే తొలిసారి అని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన లకిడి భాస్కర్ అతని కాల పరిమితి వరకు కొనసాగుతారని, అప్పటివరకు తొలగించే హక్కు లేదని తేల్చి చెప్పారు. భవిష్యత్తులో ఇటువంటి చట్ట విరుద్ధ చర్యలు చేపడితే తాము చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కొండ బత్తుల ఆంజనేయులు, ప్రసాద్ రావు, సొల్లురి మల్లేశం, డివిఎస్ మూర్తి, అమిరిశెట్టి కృష్ణ, రాజు, కార్తీక్, రాజేందర్, బండారి రమేష్, కుంభం సంతోష్, ప్రవీణ్ రావు, రఘువీర్, గడ్డి సదానందం, రాచూరి శ్రీకాంత్, వంశీకృష్ణ తదితరులు పాల్గొని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి భాస్కర్ కు మద్దతును ప్రకటించారు.

## చెల్పూర్ సర్పంచ్ ఎవరో?




**(కోరెం సుధాకర్ రెడ్డి,చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్ మండలంలో చెల్పూరు మేజర్ గ్రామపంచాయతీగా ఉంది. ఇక్కడి సర్పంచ్ పదవి ఎస్సి మహిళకు రిజర్వు అయింది. ఇక్కడ మొత్తం 14 వార్డులుండగా 2167 పురుషులు, 2375 మహిళ ఓటర్లు మొత్తం కలిపి 4542 మంది ఓటర్లు ఉన్నారు. పోలింగ్ ఈ నెల 17 న జరగనుంది. ఐతే ఇక్కడ ప్రధానపార్టీలైన కాంగ్రెస్, బి ఆర్ ఎస్, బి జె పి లు బలంగా ఉన్నాయి. అందరికి చెల్పూరు ఎన్నిక ప్రతిష్టాత్మకంగా, సవాల్ గా మారింది. కాంగ్రెస్ నుండి పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నేరెళ్ల మహేందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మొలుగూరి సరోజన ప్రభాకర్, బి ఆర్ ఎస్ నుండి ఇరుమళ్ల రాణి సురేందర్ రెడ్డి ఇక్కడ బలమైన నేతలుగా ఉన్నారు. కాగా ఈ నేతల ప్రభావం సర్పంచ్ ఎన్నికపై ఉండనుంది. కాంగ్రెస్ మద్దతుతో వనతడుపుల రఘు, బి ఆర్ ఎస్ మద్దతుతో వేల్పుల విశ్వనాథ్, అక్కినపల్లి ప్రవీణ్, బిజెపి మద్దతు తో కొంకటి రమేష్ ల సతీమణులు పోటీ చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా మరికొందరు కూడా బరిలో నిలవనున్నారు. రాజకీయంగా చైతన్య గ్రామమైన చెల్పూర్ సర్పంచ్ పదవి ఎవరిని వరిస్తుందని విషయమై ఆసక్తి నెలకొంది. ఈ స్థానాన్ని గెలుచుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు పావులు కదుపుతున్నాయి. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బి జె పి నేత, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ చెల్పూరుపై జెండా ఎగరేసేందుకు పావులు కదుపుతున్నారు.

# కాంగ్రెస్ ది ప్రజా పాలన కాదు అరాచక పాలన

**-సీఎం అయితేనేం ఎన్నికల కోడ్ వర్తించదా..ఎన్నికల కమిషన్ ఏం చేస్తున్నట్లు..?**
**-సర్పంచ్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే ప్రజా పాలన పేరిట సభ**
**-5648 కోట్లతో టిఆర్ఎస్ హయాంలో హుస్నాబాద్ ను అభివృద్ధి చేశాం**
**-3427 కోట్లతో అభివృద్ధి సంక్షేమంలో హుస్నాబాద్ ను అగ్రగామిగా నిలబెట్టాం**
**రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ 2కోట్ల అభివృద్ధి చేయలేదు**
**-సీఎం శంకుస్థాపన చేసిన పనులు ఆరు నెలల్లో పూర్తి చేసే దమ్ముందా...?**
**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఫైర్**




**చురకలు ప్రతినిధి కరీంనగర్, డిసెంబర్ 4 :** కాంగ్రెస్ ప్రభుత్వంది ప్రజా పాలన కాదని అరాచక పాలనతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి భ్రష్టు పట్టిస్తున్నారని, అవినీతి, బంధుప్రీతితో, అబద్దాలతో, అవాస్తవాలతో ప్రజల్లో గందరగోళం సృష్టించే పనిలో సీఎం రేవంత్ రెడ్డి, ఆయన మంత్రులు నిమగ్నమై సర్పంచి ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకు ఎన్నికల కోడ్ను ఉల్లంఘించారని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యుడు వొడితల సతీష్ కుమార్ ఫైరయ్యారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సతీష్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై, పొన్నం ప్రభాకర్ పనితీరుపై తీవ్ర వాగ్బానాలను సంధించారు. రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ ఉందా లేదా అనే అభిప్రాయం వ్యక్తం చేశారు సర్పంచ్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి బహిరంగంగా రాష్ట్రంలో తిరుగుతూ కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బహిరంగ సభలు పెట్టడం పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ఎన్నికల కోడ్ను ఉల్లంఘించడమేనని ఎన్నికల కమిషన్ ఉంటే తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి మీద ఆయన మంత్రివర్గంపై కేసు నమోదు చేయాలని రాష్ట్రంలో బహిరంగ సభలను ఎన్నికలు అయ్యేవరకు నిషేధించాలని డిమాండ్ చేశారు.5648 కోట్లతో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని గడచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని సంక్షేమంలో అభివృద్ధిలో 347 కోట్లతో తెలంగాణ రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలబెట్టామని చెప్పారు గడచిన టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రెండేళ్లలో నియోజకవర్గ వ్యాప్తంగా రెండు కోట్ల పని చేసిన దాఖలాలు లేవని విమర్శించారు.హుస్నాబాద్ లో సీఎం పర్యటనతో ఒరిగిందేమీ లేదని, సీఎం శంకుస్థాపన చేసిన పనుల్లో ఆరు నెలల్లోపు పూర్తిచేసే దమ్ము మంత్రి పొన్నం ప్రభాకర్కు ఉందా అనే ప్రశ్నించారు లేనియెడల మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గడచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో అవినీతి రహితంగా అక్రమాలకు తావు లేకుండా తాను వ్యవహరించాలని ప్రస్తుతం హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్న ప్రతి పనికి ఓ రేటు మాట్లాడుకుని అవినీతి బంధుప్రీతితో చెడ్డ పేరు తీసుకువస్తున్నారని ఆరోపించారు. తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని అవినీతి లేదని నిరూపించే దమ్ము పొన్నం ప్రభాకర్కు ఉందా అని సవాల్ విసిరారు. నాడు గౌరవెల్లి రిజర్వాయర్ నిర్మాణాన్ని అడుగడుగునా అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీ అని, పదేళ్లలో 96% రిజర్వాయర్ ను పూర్తి చేసి అందులో ఒకటి ఎం సి వరకు నీళ్లు నింపిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.కుర్చీ వేసుకుని గౌరవిల్లిని పూర్తి చేస్తానని చెప్పి మాట నిలబెట్టుకున్న ఘనత కెసిఆర్ దన్నారు. రిజర్వాయర్ కాలువల భూసేకరణ, నిర్మాణానికి సంబంధించి కూడా టిఆర్ఎస్ ప్రభుత్వం రూ 200 కోట్లు కేటాయించిన విషయం మర్చిపోవద్దన్నారు. కాలువలకు రూ437 కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పుకోవడం తప్ప ఇప్పటివరకు కనీసం తట్టెడు మట్టి కూడా తీయలేకపోయారు. రెండేళ్లలో మీరేం చేశారనేది ఆలోచించుకోవలన్నారు.పిసిసి అధ్యక్షుడి హోదాలో ఎన్నికలకు ముందు పాదయాత్రలో భాగంగా గండిపల్లిని సందర్శించి అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తానని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి రెండేళ్లు గడిచిన గండిపల్లి ఊసు కూడా ఎత్తడం లేదు.2014 ముందు హుస్నాబాద్ పట్టణం ఎలా ఉండేది అనంతరం ఎలా మారింది అనేది ఇక్కడ ప్రజలందరికీ తెలుసు... ఇక్కడ ఎలాంటి అభివృద్ధి జరగలేదనడం సీఎం, మంత్రి విజ్ఞతకే వదిలేస్తున్నా ఎలాంటి అభివృద్ధి జరగందే హుస్నాబాద్ పట్టణానికి పలుమార్లు జాతీయ అవార్డులు వచ్చాయా హుస్నాబాద్ నియోజకవర్గంలో చిన్న నీటి వనరులను అభివృద్ధి చేసిన ఘనత మాకే దక్కుతుంది మహాసముద్రం గండి, గాడుదులలొద్ది నిర్మాణం చేసింది మేమే... శనిగరం ప్రాజెక్టు, చెరువులు కుంటల మరమ్మత్తులు ఎవరు చేశారు చెప్పాలి. ఇది అభివృద్ధి కిందికి రాదా...కేవలం ఒక కళాశాలకు అనుమతులు తెచ్చి హుస్నాబాద్ కు ఎంతో చేశామని చెప్పడం ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.కోట్ల రూపాయలు మంజూరు చేసామని చెప్పడం తప్ప పనులు పూర్తి చేసి చూపించిన దాఖలాలు ఎక్కడైనా కనిపించాయా.స్థానిక మంత్రిది మాటలు ఎక్కువ పనులు తక్కువ అనే చందంగా ఉన్నది.హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు నిస్వార్ధంగా సేవలందించడంతోపాటు సాధ్యమైనంత అభివృద్ధి చేశాము తప్ప ఎన్నడు కూడా కమిషన్లకు కక్కుర్తి పడలేదు దమ్ముంటే ఆరు నెలల్లో ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన పనులన్నీ పూర్తి చేసి చూపించాలి.అప్పుడు ప్రజలు నమ్ముతారు తప్ప ఇప్పుడు వచ్చి సభలు పెట్టి ఎన్ని ఊకదంపుడు ముచ్చట్లు చెప్పిన ఇక్కడి ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.6 గ్యారంటీలను అమలు చేయలేక 420 హామీలను నెరవేర్చలేక గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓడిపోతామని భయంతోనే ముఖ్యమంత్రి జిల్లా పర్యటన చేస్తూ బహిరంగ సభలు పెడుతున్నాడు.సర్పంచ్ ఎన్నికల్లో లబ్ధి కోసమే తప్ప సీఎం బహిరంగ సభలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు.కమిషన్ల కోసమే పక్కాగా ఉన్న దవాఖాన భవనాన్ని కూల్చివేశారు. చిత్తశుద్ధి ఉంటే కొత్త భవనాన్ని మరోచోట విశాలమైన స్థలంలో నిర్మించవచ్చు కదా తొమ్మిదిన్నర ఏండ్ల టిఆర్ఎస్ పాలనలో రూ 5649 కోట్ల అభివృద్ధి రూ 3427 కోట్ల సంక్షేమాన్ని అందించిన ఘనతమాదే గౌరవెల్లి భూనిర్వాసితులను రెచ్చగొట్టి ఎకరాకు రూ.30 లక్షల పరిహారం ఇప్పిస్తామని చెప్పిన పొన్నం ప్రభాకర్ ఇప్పుడు కేవలం రూ.15 లక్షలు ఇస్తామనడం హాస్యాస్మంతంగా ఉందన్నారు.స్థానిక మంత్రి ఉన్నం ప్రభాకర్ ఇప్పటికైనా తన తీరును మార్చుకోవాలని కేవలం సంపాదన ధ్యేయంగా పనిచేయకుండా సేవా దృక్పథంతో ప్రజలకు సేవలందించాలని హితవు పలికారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వలస కార్మికుల పిల్లల చదువును ప్రోత్సహిస్తాం

**-ఇటుక బట్టీల్లో పిల్లలను బడిలో చేర్పించండి**
**-పోషకాహారం, వైద్యం అందజేస్తాం**
**- కలెక్టర్ పమేలా సత్పతి**
**-గట్టుభూత్కుర్‌లో ప్రత్యేక తరగతి ప్రారంభం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, డిసెంబర్ 04 :** జిల్లాలోని వలస కార్మికుల పిల్లల చదువును ప్రోత్సహిస్తామని,ఇందుకోసం జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో వారికి ప్రత్యేక తరగతి గదులను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.గంగాధర మండలం గట్టుభూత్కూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వలస కార్మికుల పిల్లల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తరగతి గదిని కలెక్టర్ గురువారం ప్రారంభించారు.ఇక్కడ 42 మంది వలస కార్మికుల పిల్లలని గుర్తించి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు.ఈ సందర్భంగా తరగతి గదిలోని చిన్నారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వివిధ భాషల్లో పలుకరించి చదువు,స్వస్థలం,కుటుంబ సభ్యుల వివరాల వంటివి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వలస కార్మికుల పిల్లలందరినీ గుర్తించి వారికి సమీప పాఠశాలల్లో ప్రత్యేక తరగతి గదిలో విద్యా బోధన చేస్తున్నామని తెలిపారు. గత ఏడాది సుమారు 500 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్చి చదువు చెప్పించామని అన్నారు. ఈ సంవత్సరం కూడా మరిన్ని పాఠశాలల్లో ఈ పిల్లల కోసం ప్రత్యేక తరగతి గదులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.పాఠశాలకు వచ్చే పిల్లలందరికీ మధ్యాహ్న భోజనం, పోషకాహారం అందిస్తామని తెలిపారు. ప్రత్యేక మెడికల్ క్యాంపు ల ద్వారా వారి ఆరోగ్యాన్ని పరిరక్షిస్తామని అన్నారు. వలస కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసే పాఠశాలల్లో అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇటుక బట్టీల యజమానులతో మాట్లాడి పాఠశాల వరకు రవాణా సదుపాయం ఉండేలా చూడాలని సూచించారు.కార్మికుల పిల్లలు వివిధ రాష్ట్రాల నుండి వస్తున్నందున వారికి ఇంగ్లీషులో బోధన చేయాలని సూచించారు. గణితం ఇంగ్లీషు సబ్జెక్టులను ముఖ్యంగా బోధించాలని విద్యా వాలంటీర్లను ఆదేశించారు. దీనివల్ల వారు భవిష్యత్తులో ఏ రాష్ట్రానికి వెళ్లినా ఉపయోగపడుతుందని అన్నారు. కార్మికుల పిల్లలకు అవసరమైన యూనిఫాం, పుస్తకాలు, నోట్ బుక్కులు వంటివి అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**పూర్వ ప్రాథమిక పాఠశాల సందర్శన**

విద్యాశాఖ ఆధ్వర్యంలో గట్టుబూత్కూరు మండల ప్రాథమిక పాఠశాలలోని పూర్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఇక్కడ పూర్వ ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న పిల్లలతో మమేకమయ్యారు. ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని, ఇందుకోసం ప్రభుత్వం నుండి వచ్చిన అన్ని ఆట వస్తువులను, పుస్తకాలను వినియోగించాలని సూచించారు. పూర్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నమోదు, హాజరు శాతం పెంచాలని అన్నారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ రజిత, మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు తదితరులు ఉన్నారు.

# రామగుండం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్‌లో ముందడుగు ఏఏఐ సర్వే నిర్వహణ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 4 :** రామగుండం-పెద్దపల్లి ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు కోసం జరుగుతున్న ప్రయత్నాలు వేగవంతమవుతున్నాయని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వంశీకృష్ణ తెలిపారు.ఈ అంశంపై అనేక సార్లు సివిల్ ఏవియేషన్ మంత్రి రామ్మోహన్ నాయుడును కలిసి కోరిన విషయాన్ని ఎంపీ గుర్తు చేశారు.మొదట పరిశీలించిన స్థలంలో భౌతిక అడ్డంకులు ఉండటంతో ఏఏఐ ఆ లొకేషన్‌ను తిరస్కరించింది. అయితే ఎంపీ వంశీకృష్ణ నిరంతర ప్రయత్నాలతో కొత్త స్థలంలో ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ చేయడానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ కోసం రూపాయలు 50లక్షలు సెంటర్‌కు చెల్లించబడినట్లు ఎంపీ పేర్కొన్నారు.గురువారం రోజున రామగుండంలో ఏఏఐ అధికారుల సర్వే పూర్తి ఎంపీ వివరాల ప్రకారం, గురువారం డిసెంబర్ 4ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు రామగుండం ప్రాంతాన్ని సందర్శించి కొత్త ల్యాండ్ సర్వే నిర్వహించారు.రన్‌వే ఏర్పాటుకు అనుకూలత, భౌగోళిక పరిస్థితులు,రోడ్డు-రైలు కనెక్టివిటీ వంటి అంశాలను పరిశీలించినట్లు ఎంపీ తెలిపారు.సర్వే అనంతరం ఏఏఐ అధికారులు తమ తదుపరి నిర్ణయాన్ని త్వరలో వెల్లడిస్తామని ఎంపీకి తెలియజేశారు.ప్రీ-ఫీజిబిలిటీ రిపోర్ట్ వచ్చిన తర్వాత భూసేకరణ,నిర్మాణానికి సంబంధించిన చర్యలు ముందుకు సాగుతాయని చెప్పారు.ఎయిర్‌పోర్ట్ వల్ల భారీ అభివృద్ధి ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుతో రామగుండం,సింగరేణి ప్రాంతాలతో పాటు పెద్దపల్లి,మంచిర్యాల,ఆదిలాబాద్ జిల్లా లకు పారిశ్రామిక అలాగే ఆర్థిక అభివృద్ధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని ఎంపీ వంశీకృష్ణ అన్నారు. మీ ఆశీర్వాదంతో రామగుండం ఎయిర్‌పోర్ట్ వచ్చే వరకు నిరంతరం కృషి చేస్తాను అని ఎంపీ పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ గురు దత్తాత్రేయ జయంతి వేడుకలు

**-శ్రీ గురు దత్తాత్రేయ స్వామి వారికి పంచామృతాభిషేకాలు ప్రత్యేక పూజలు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 4 :** శ్రీ భక్త మార్కండేయ దేవాలయములో గత వారం రోజుల నుండి భక్తిశ్రద్ధలతో శ్రీ గురు దత్తాత్రేయ చరిత్ర పారాయణాన్ని భక్తులు మహిళలు సామూహికంగా దత్త పారాయణాన్ని నిర్వహించారు. ఈరోజుతో ముగియడంతో కలశ ఉద్వాసన పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గురు దత్తాత్రేయ స్వామి జయంతిని పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం శ్రీగురు దత్తాత్రేయ స్వామి వారికి పంచాముతాభిషేకాలను, ప్రత్యేక పూజలను నిర్వహించి పలు పుష్పాలతో చక్కగా అలంకరించి మంగళహారతుల ను సమర్పించారు.ఈ పూజా కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు మేడిపల్లి శ్రీనివాస శర్మ, జన మంచి సత్యనారాయణ శర్మ నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ గురు దత్తాత్రేయ స్వామి వారికి భక్తుల స్వహస్తాలతో పంచామృతాభిషేకాలను నిర్వహించారు.అనంతరం ఆలయంలోని శ్రీ గాయత్రి అమ్మవారిని శ్రీ భక్త మార్కండేయ స్వామి వారిని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్నారు.విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాలను అందజేసి అన్నప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బోగ గంగాధర్,ఆలయ ప్రధాన కార్యదర్శి గాదాసు రాజేందర్ బోగరాజు, మానపురి మహేష్,కొక్కుల ప్రభాకర్, కార్యవర్గం సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా భద్రతకు హోమ్ గార్డుల సేవలు అమూల్యమైనవి




**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 4 :** ప్రజాభద్రత, విపత్తు ప్రతిస్పందన, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల నిర్వహణ విభాగాల్లో హోమ్ గార్డులు అందిస్తున్న సేవలు అత్యంత అభినందనీయమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు గురువారం నిర్వహించిన హోమ్ గార్డ్ రైజింగ్ డే వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతలు, ట్రాఫిక్, క్రైమ్ నివారణ,కమ్యూనిటీ పోలీసింగ్, విపత్తు నిర్వహణ వంటి విభాగాల్లో అత్యుత్తమ పనితీరును కనబరుస్తు అత్యవసర పరిస్థితుల్లో హోమ్ గార్డులు చూసే అంకితభావం ప్రశంసనీయమన్నారు. జిల్లా హోమ్ గార్డ్ సిబ్బంది ప్రతి డ్యూటీని బాధ్యతగా నిర్వహించే వారి క్రమశిక్షణ, సేవా స్ఫూర్తి పోలీస్ శాఖకు గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్,సైదులు, వేణు,రిజర్వ్ ఎస్ ఐలు,హోమ్‌గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.



# బద్దిపల్లి గ్రామ బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా తాండ్ర రాజశేఖర్



**చురకలు విలేఖరి,కరీంనగర్, డిసెంబర్, 04 :** కరీంనగర్ రూరల్ మండలం బద్దిపల్లి గ్రామ బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా తాండ్ర రాజశేఖర్ బరిలో నిలిచారు. బిఆర్ఎస్ నాయకులు తాండ్ర రాజశేఖర్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాషాయతీర్థం పుచ్చుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బద్దిపల్లి గ్రామ బిజెపి సర్పంచి అభ్యర్థిగా తాండ్ర రాజశేఖర్ పోటీ చేస్తున్నారు. కార్యక్రమంలో మండల ఎలక్షన్ ఇన్చార్జి పొన్నం వెంకట రమణ,మండల అధ్యక్షులు కుంట తిరుపతి,మాజీ అధ్యక్షులు కడార్ల రతన్ కుమార్,జిల్లా కౌన్సిల్ మెంబర్ వేముల అనిల్,శక్తి కేంద్ర ఇన్చార్జి పోర్తి అనిల్,డాక్టర్ సునీల్ మంగళం,పోరెడ్డి నరేందర్ రెడ్డి,బూత్ అధ్యక్షులు ముఖ్యనాయకులు,ఆరు గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.